జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 14 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 67 | పేజీలు: 21 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

**పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,మే13(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

మిగతా1 2లో..

### అమూల్ పాలధర పెంపు


**లీటర్‌కు రెండు రూపాయలు పెంచిన సంస్థ**

**నేటినుంచే పెంచిన ధరలు అమల్లోకి**

**అదే బాటలో మదర్ డెయిరీ కూడా పెంపు**

హైదరాబాద్,మే13 (ప్రజాజ్యోతి): అమూల్ బ్రాండ్‌పై పాల ఉత్పత్తులు విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ పాల

మిగతా 2లో..



## విశ్వాస పరీక్షలో నెగ్గిన

# విజయ్

**తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు**

**విశ్వాస పరీక్షను బహిష్కరించిన డీఎంకే**

**అన్నాడీఎంకే చీలిక వర్గం టీవీకేకు అనుకూల ఓటు**

**ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సీఎం విజయ్**

చెన్నై,మే13 : తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా

మిగతా 2లో..

## పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

**వరుసగా ఐదోసారి సీఎంగా బాధ్యతలు**

**ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజరు**

**ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని**



పుదుచ్చేరి,మే13: కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు

మిగతా 2లో..

# హైదరాబాద్‌లో ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్



## ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్

## సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో ఖోస్రోషాహి వెల్లడి

హైదరాబాద్,మే 13) : హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల

మిగతా 12లో..



## బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ,మే13(ప్రజాజ్యోతి): బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం

మిగతా 12లో..

### ఎయిర్ ఇండియా సర్వీసులు నిలిపివేత

న్యూఢిల్లీ,మే13: ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన

మిగతా 12లో..

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

- పశువుల అక్రమ రవాణాపై నిఘా
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు
- ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం
- అధికారులతో డీజీపీ సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,మే13 (ప్రజాజ్యోతి): ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

మిగతా 2లో..

## బండి భగీరథ్ అప్‌స్కాండింగ్

**నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం**

**పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరు**

**15న ఆధారాలతో విచారణకు వస్తా**

**పోలీసులకు బండి భగీరథ్ లేఖ**

హైదరాబాద్,మే13(ప్రజాజ్యోతి): కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి.

మిగతా 12లో..



## బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

- ఆయనను రక్షించాల్సిన అవసరం మాకేముంది
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,మే13 (ప్రజాజ్యోతి): పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్

మిగతా 12లో..




## బీజింగ్ చేరుకున్న ట్రంప్

9 ఏళ్ల తరవాత మళ్లీ చైనా పర్యటన

బీజింగ్,మే13 (ప్రజాజ్యోతి): మూడు రోజుల పర్యటన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌కు చేరుకున్నారు. చివరిసారి 2017లో ట్రంప్ చైనా వెళ్లారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ చైనా పర్యటనకు వెళ్లారు. ఇరాన్ యుద్ధం, చైనాతో ట్రేడ్ వార్, తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం నేపథ్యంలో ఈ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయా విషయాలపై చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌తో ట్రంప్ చర్చించనున్నట్లు సమాచారం. అమెరికా

మిగతా 2లో..




## నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

దేశంలో ఏకకాలంలో సోదాలు

ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన

న్యూఢిల్లీ,మే13 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా

మిగతా 2లో..

# సంపాదకీయం


## ఎన్‌టిఎ వైఫల్యంతో విద్యార్థులకు శాపం!

కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయితే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పిచడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది. ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యంగానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

## బీజింగ్ చేరుకున్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా చైనా చేరుకున్నారు. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌తో పాటు చైనా వెళ్లారు. తాను కూడా బీజింగ్ చేరుకున్నట్టు మస్క్ ట్వీట్ చేశారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్ కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా చైనాకు వెళ్లినట్టు సమాచారం . చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి . ఇదే సమయంలో ఇరాన్ యుద్ధం కూడా ఈ సమావేశానికి ప్రధాన అజెండాగా మారింది. చైనా ప్రభావంతో ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. బీజింగ్ విమానాశ్రయంలో ట్రంప్‌నకు ఘన స్వాగతం లభించింది. చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్, ట్రంప్‌నకు స్వాగతం పలికారు.



## విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్



మొదటిపేజీ తరువాయి..

ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది.

అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు. ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు.

అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

మొదటిపేజీ తరువాయి..

తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎంఎఫ్) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అమూల్ పాలధర పెంపు

మొదటిపేజీ తరువాయి..

ధరలను పెంచింది. లీటర్‌కు రూ.2 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మే 14 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. అమూల్ స్టాండర్డ్ మిల్క్, గేదె పాలు, ఆవు పాలు, గోల్డ్, స్లిమ్ / ట్రిమ్, టీ-స్పెషల్ పాల ధరలు లీటరుకు రూ.2 చొప్పున పెరగనున్నాయి. గతేడాది మే 1న చివరి సారిగా ధరలు సవరించింది. ఉత్పత్తి



వ్యయం పెరిగిన నేపథ్యంలో ధరల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అమూల్ తెలిపింది. పశవుల దాణా, ప్యాకేజింగ్ ఖర్చులు, చమురు ధరలు పెరుగుదల దీనికి కారణమని పేర్కొంది. పాల రకాన్ని బట్టి లీటరుకు 2.5 నుంచి 3.5 శాతం మేర ధరలు పెరుగుతున్నాయని, ఆహార పదార్థాల ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఈ పెంపు తక్కువేనని పేర్కొంది. మదర్ డెయిరీ కూడా పాల ధరలను పెంచింది. లీటరుకు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. మే 14 నుంచి పెరిగిన పాల ధరలు అమల్లోకి రానున్నాయని తెలిపింది. పాల ధరలను అమూల్, మదర్ డెయిరీ పెంచిన నేపథ్యంలో ఇతర కంపెనీలూ ఇదే బాటలో పయనించే అవకాశం ఉంది.

## నీట్ పేర్ లీక్‌లో సిబిఐ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు.

సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరిం చినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది.

## బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

**– హాజరైన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి) :** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలపై రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ జిల్లా ఎస్పీలు, సిపిలు,ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నీట్ అక్రమాలపై యువజన కాంగ్రెస్ ఆగ్రహం



**నేరడిగొండ, మే 13 (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవా రం నేరేడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రింబగళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును కేంద్రం అంధకారంలోకి నెట్టిందని ఆరోపించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఏ) పారదర్శకతను కాపాడలేకపోయిందని, అక్రమార్కులకు కొమ్ముకాస్తూ విద్యార్థుల మానసిక క్షోభకు కారణమవుతోందని మండిపడ్డారు. గతంలోనూ పరీక్షల వైఫల్యాల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేస్తూ, వైద్య విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడుతోందని ధ్వజమెత్తారు.నీట్ అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తాం."బద్దం పోతారెడ్డి, బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ మోలానా, యువజన కాంగ్రెస్ నాయకులు బండి లింగన్న, క్రాంతి కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**– తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



**మంచిర్యాల, 13 మే (ప్రజా జ్యోతి) :** కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేసి నిష్పక్షపాత విచారణ జరపాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ నెల 8న హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఒక మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోం దని ఆయన అన్నారు. ఐదు రోజులు గడిచినా అరెస్టు జరగకపోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఫోక్సో కేసుల్లో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారణ చేపట్టాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. గతంలో కూడా సాయి భగీరథపై ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, దాడుల ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. కేసు నుంచి తప్పించుకునేందుకు బాధిత బాలికపై కౌంటర్ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు. రాజకీయ, ఆర్థిక ప్రభావంతో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయ కత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత బాలికకు భద్రత కల్పించాలని, కేసును నిష్పక్షపా తంగా విచారించాలని కోరారు. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని కొండు బానేష్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ



**జైపూర్ మే 13 ప్రజాజ్యోతి :** జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ కమిటీల ఏర్పాటుకు బుధవారం దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.పార్టీ అధిష్టానం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ కొనసాగుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల విశ్వంబర్ రెడ్డి తెలిపారు.మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రతి గ్రామం నుంచి రెండు నుంచి మూడు వరకు దరఖాస్తులు అందినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషి స్తాయని అన్నారు. గురువారం కూడా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు గోనె నర్సయ్య, జనార్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్ కాంగ్రెస్, పార్టీ సీనియర్ నాయకులు అంబల్ల రవి,సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

**– కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి) :** మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు ముందుకు రావాలి

- పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయండి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, సీపీఓ జీవరత్నం, వివిధ మండలాల ఎంఈఓలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బీసీ-డి కుల ధృవీకరణ పత్రంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**– బీసీ జేఏసీ చైర్మన్ సిద్ది రమేష్ యాదవ్ ఆరోపణలు**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి) :** చెన్నూర్ పట్టణానికి చెందిన మార్వాడి వ్యాపారవేత్త శ్యామ్ సుందర్ దేవడా అక్రమంగా బీసీ-డి కుల ధృవీకరణ పత్రం పొందిన విషయంపై మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు బీసీ జేఏసీ చైర్మన్ సిద్ది రమేష్ యాదవ్ అధికారిక ఫిర్యాదు సమర్పించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఈ ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా సిద్ది రమేష్ యాదవ్ మాట్లాడుతూ, శ్యామ్ సుందర్ దేవడా అసలు ఓసీ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ప్రభుత్వ శాఖలను తప్పుదారి పట్టిస్తూ బీసీ-డి (మాలి) కుల ధృవీకరణ పత్రాన్ని అక్రమంగా పొందినట్లు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం నంబర్ సిఎన్‌డీ022324883530, తేదీ 04-01-2023 వివరాలను అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. గతంలో కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా ప్రభుత్వం నియమించిన సమయంలో శ్యామ్ సుందర్ దేవడా తన కమ్యూనిటీని ఓసీగా పేర్కొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం పొందిన బీసీ-డి కుల ధృవీకరణ పత్రం చట్టబద్ధతపై ఇదే అనుమానాలకు తావిస్తోందన్నారు. అలాగే, శ్యామ్ సుందర్ దేవడా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మార్వాడీ వ్యాపార వర్గానికి చెందిన వ్యక్తిగా చెన్నూర్‌లోని మార్వాడీ భవన్ కార్యకలాపాలలో నిరంతరం పాల్గొంటూ తమ కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అయినప్పటికీ తప్పుడు సమాచారం ఆధారంగా బీసీ-డి కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా చూపించుకొని ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందడం వల్ల నిజమైన బీసీ వర్గాలకు చెందిన అర్హులైన వారికి అన్యాయం జరుగుతోందని, రిజర్వేషన్ వ్యవస్థ అసలు ఉద్దేశ్యమే దెబ్బ తింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికార రికార్డులను పరిశీలించాలని, అక్రమంగా పొందిన బీసీ-డి కుల ధృవీకరణ పత్రాన్ని వెంటనే రద్దు చేయాలని, ఇందులో సంబంధం ఉన్న వారిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా పరిపాలనను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీసీ జేఏసీ కన్వీనర్ వొడ్డేపల్లి మనోహర్, హైకోర్టు న్యాయవాది పొన్నం రవీందర్, అక్కల రాజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్ బదిలీ రద్దు..?

**– ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సంప్రదింపులతో సానుకూల సంకేతాలు – సాంకేతిక తప్పిదంతోనే బదిలీ జరిగిందన్న సమాచారం**






**మంచిర్యాల, 13, మే (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ బదిలీ ఉత్తర్వులు రద్దు కానున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఈ విషయంపై మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హైదరాబాద్‌లోని మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న బదిలీ ఉత్తర్వులను రద్దు చేసి, జి. అన్వేష్‌ను యథావిధిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగించే అవకాశాలు ఉన్నాయని చర్చ సాగుతోంది. మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని సమాచారం. వాస్తవానికి ఇటీవల జరిగిన మున్సిపల్ అధికారుల బదిలీల్లో సాంకేతిక పరమైన తప్పిదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న గద్దే రాజును మంచిర్యాలకు బదిలీ చేయాలనే ప్రతిపాదనలో కొన్ని పరిపాలనా అంశాలు స్పష్టత లేకుండానే ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడి పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మంచిర్యాల పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, కొనసాగుతున్న మున్సిపల్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని జి. అన్వేష్‌ను కొనసాగించాలనే అభిప్రాయం బలంగా వ్యక్తమైందని సమాచారం. దీంతో బదిలీ ఉత్తర్వులపై పునర్విమర్శ చేపట్టిన ఉన్నతాధికారులు త్వరలోనే రద్దు ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ల బదిలీల వ్యవహారం ప్రస్తుతం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన బదిలీల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న గద్దే రాజును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేయగా, ఇక్కడ కమిషనర్‌గా కొనసాగుతున్న జి. అన్వేష్‌ను వేములవాడకు బదిలీ చేశారు. అయితే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు అదనంగా అసిస్టెంట్ కమిషనర్‌ను నియమించాలని స్థానికంగా కోరుతుండగా, ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్‌కే బదిలీ ఉత్తర్వులు రావడంతో పరిస్థితి చిక్కుముడిగా మారినట్లు తెలుస్తోంది. దాంతో ఈ అంశంపై ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హైదరాబాద్‌లోని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి పరిస్థితిని యథాతథ స్థితికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఇప్పటికే కొత్తగా 60 డివిజన్లతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కావడం, అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టడం జరిగింది. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పాలకవర్గం ముందుకు సాగుతున్న తరుణంలో కమిషనర్ల బదిలీల గోల ప్రజాప్రతినిధులకు ఒకరకంగా చికాకుగా మారినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే విస్తీర్ణ పరంగా పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న మంచిర్యాలలో పన్నుల వసూళ్లు, సిబ్బంది నిర్వహణ, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, పట్టణ అభివృద్ధి పనులు వంటి కీలక అంశాలు విస్తృతంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క కమిషనర్‌తోనే మొత్తం వ్యవస్థను సమర్థంగా నడపడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో కనీసం మరో అసిస్టెంట్ కమిషనర్‌ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు నియమిస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందని పౌరులు, ప్రజాప్రతినిధుల నుంచి సూచనలు వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో జి. అన్వేష్ బదిలీ రద్దు, అదనపు అధికారుల నియామకంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## మెగా జాబ్ మేళాపై అవగాహన సదస్సు



**నేరడిగొండ, మే 13 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న 'మెగా జాబ్ మేళా'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా ఆదేశాల మేరకు బుధవారం నేరడిగొండ ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేదిక చిలుకూరి లక్ష్మీ గార్డెన్, మావల, అదిలాబాద్. ఈనెల 20వ తేదీ. రిజిస్ట్రేషన్: జాబ్ మేళా క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్యామ్ సుందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు గడ్డం నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. సందేహాల కోసం సంప్రదించండి: ఏవైనా సందేహాలు ఉంటే 9666612707, 7981255978 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## సోనాలలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్



**సోనాల, మే 13: (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో పీఏసీఎస్ బోథ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జొన్న రైతులు గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య ను, పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు సంచులు అందించాలన్నారు. సరైన సమయంలో గన్ని బ్యాగులు ఇవ్వకపోతే గన్ని బ్యాగులు రైతులు స్వయంగా తెచ్చుకుంటే ఒక్కో బ్యాగు కు 22 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు చౌహన్ వినోద్ సింగ్ మరియు సర్పంచులు గైక్వాడ్ శ్రీరామ్, బల్వీర్ సింగ్, మడవి రమాదేవి, డిసిసి కార్యదర్శి హరి సింగ్. సోనాల బిజెపి మండల కన్వీనర్ బోరే రవీందర్, వార్డ్ మెంబర్లు పంచాక్షరి, బోత్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అమృతరావ్ పాటిల్, బాసెట్టి సుదర్శన్, చిలుకూరి నరేందర్, మునేశ్వర్ సోమన్న, బోత్ బీసీ సెల్ అధ్యక్షులు జుంగాల భోజన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి) :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.

మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాముల్లో నిల్వ చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు లేకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేక అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన-2027 అవగాహన ర్యాలీ

- ఖచ్చితమైన జనగణనతోనే అభివృద్ధికి బలమైన పునాది
- ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజా జ్యోతి) :** జనగణన--2027లో ప్రతి కుటుంబం స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు హనుమకొండ నగరంలో బుధవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పాల్గొని జనగణన ప్రాముఖ్యతను వివరించారు. హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ భీమారం సర్కిల్ వరకు కొనసాగింది. దేశాభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం, ఖచ్చితమైన సమాచారం అవసరాన్ని తెలియజేస్తూ నినాదాలతో ర్యాలీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మానవహారం ఏర్పాటు చేసి, జనగణన--2027లో తప్పనిసరిగా పాల్గొని కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకుంటామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ జనగణన కేవలం లెక్కల ప్రక్రియ మాత్రమే కాకుండా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు పునాది అని అన్నారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ ప్రక్రియ ద్వారా ప్రజల జీవన పరిస్థితులు, అవసరాలు, అభివృద్ధి సూచికలు అంచనా వేయవచ్చని తెలిపారు. కోవిడ్ కారణంగా ఆలస్యమైన జనగణన ప్రక్రియను తిరిగి ప్రారంభించామని, ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్‌లో ఇంటికి సంబంధించిన దాదాపు 30 అంశాలపై వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఇంటి పైకప్పు, ఫ్లోరింగ్, మరుగుదొడ్డి, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, కంప్యూటర్, మొబైల్ ఫోన్ వంటి వివరాలు నమోదు చేస్తారని చెప్పారు. సరైన జనాభా లెక్కల ఆధారంగానే వచ్చే పది సంవత్సరాల ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు రూపొందుతాయని పేర్కొన్నారు.

ఇంటింటికీ వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల వద్ద అధికారిక గుర్తింపు కార్డులు ఉంటాయని, ప్రజలు నమ్మకంతో వివరాలు అందించాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేసిన వారు తమ ఐడీని ఎన్యూమరేటర్‌కు తెలియజేస్తే డేటా వెరిఫికేషన్ వేగంగా పూర్తవుతుందని చెప్పారు. ర్యాలీలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఉప కమిషనర్లు బిర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి, సమ్మయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, బల్దియా వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, మెప్మా సభ్యులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన పకడ్బందీగా నిర్వహించాలి

న్యూ శాయంపేటలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజా జ్యోతి) :** జనగణన--2027 తొలి దశలో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన, హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతంలో బుధవారం కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా గణన చేపట్టాలని సూచించారు.

ప్రజలు జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించి సరైన వివరాలు ఇవ్వాలని కోరారు. భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి రంగాల ప్రణాళికలకు జనగణన గణాంకాలు కీలకమని తెలిపారు. హౌస్ లిస్టింగ్‌లో ఇంటి నిర్మాణం, కుటుంబ సభ్యుల వివరాలు, ప్రాథమిక వసతులు తదితర అంశాలను ఖచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అపోహలకు తావులేకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా కవర్ చేసి, ఏ ఒక్క కుటుంబం కూడా గణనలో మిగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన పరిధిపై పూర్తి అవగాహనతో పనిచేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సంతోష్, ఆర్ఐ కృష్ణారావు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలి

- రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి
- ధాన్యం దిగుమతి, రవాణా వేగవంతం చేయాలి
- కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 13 (ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని, ధాన్యం దిగుమతి, రవాణా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ అన్నారు. బుధవారం, జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కుందారం, దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను, అయ్యంగారిపల్లి, గూడూరు, ఘనపూర్ స్టేషన్ మండలంలోని శివునిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్రస్థాయిలో సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్లను, ఇప్పటివరకు కేంద్రాలకు వచ్చిన ధాన్యం, అందులో ఎంత కొనుగోలు చేశారు? ఎంత మిల్లులకు తరలించారు? లారీల గురించి కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి అన్‌లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, కొనుగోలు అనంతరం వెంటనే రశీదులు అందజేయాలని తెలిపారు. కేంద్రాల్లో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను సక్రమంగా పరిశీలిస్తూ రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అన్నారు. ధాన్యం నిల్వ, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి ఎక్కడా నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. ధాన్యం బస్తాల దిగుమతిలో మిల్లుల వద్ద ఒకరు తప్పకుండా బాధ్యత వహించి, త్వరితగతిన దిగుమతి అయ్యేలా చూడాలన్నారు. కొనుగోళ్లకు సంబంధించిన ప్రతి రిజిస్టర్, ట్రక్ షీట్ పక్కాగా నిర్వహించాలని తెలిపారు. సరిపడా హమాలీలను సమాకుర్చుకోవాలని, లారీలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులు, కేంద్రం నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏపీఎంలు, సీసీలు, కేంద్ర నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటు చేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## పోచంపల్లి ఫౌండేషన్ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం

- మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సేవలు
- 45 రోజుల శిక్షణ అనంతరం మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ





**పరకాల, మే 13, (ప్రజా జ్యోతి) :** మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఫౌండేషన్ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వరంగల్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కొబ్బరికాయ కొట్టి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రతినిధులు కొక్కిరాల రాకేష్ రావు, చందా కుమారస్వామి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంలో పరకాల పట్టణానికి చెందిన నిరుద్యోగ మహిళలు, యువతులకు ఉచితంగా కుట్టుపనిలో ఆధునిక నైపుణ్యాలపై శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 45 రోజుల శిక్షణ పూర్తైన అనంతరం అర్హులైన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. తద్వారా వారు స్వయం ఉపాధి పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. స్థానిక మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి, కొక్కిరాల దీప్తి, గండె వెంకటేశ్వర్లు, పంచగిరి శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, ఇంగిలి వీరేష్ రావు, పిట్ట స్వప్న దేవేందర్, గంట కళావతి, దగ్గు సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అభివృద్ధికి గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట, మే 13, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను ప్రజల విశ్వాస కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, స్థానిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక విద్యా వారోత్సవాల సందర్భంగా సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు పాఠశాల విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పించే వర్క్‌షాప్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదా ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంస్కరణలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్య సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని, ప్రతి గ్రామంలో విద్యా వికాసం జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధి కేవలం ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, స్థానిక సంస్థలు కలిసి పని చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాలల పరిస్థితిని సర్పంచులు తరచూ పరిశీలించాలని, విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రత్యేక విద్యా వారోత్సవాలు విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు పాఠశాలల పట్ల సమాజ బాధ్యతను కూడా పెంచుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామస్థాయి అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తోందని, ప్రతి శాఖ ప్రజలకు చేరువయ్యేలా ప్రత్యేక కార్యాచరణలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి–రాజేందర్, ఫ్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, నునావత్ కమ్లి–కీమా నాయక్, మలోత్ దేవేందర్, తిరుపెల్లి వాణి–కుమారస్వామి, సర్పంచులు, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమ, ఎంపీడీవో, ఎంఈఓ, ప్రజాప్రతినిధులు, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి మే 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం జరిగిన వివాహ వేడుకలలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండల నాయకులతో కలిసి వేడుకలకు హాజరై నూతన వధూవరులను కానుకలను ఇచ్చి ఆశీర్వదించారు. సందర్భంగా మైలారం, మోరిపిరాల , కొండూరు,గట్టి కళ్ళు గ్రామాలకు చెందిన కార్యకర్తల వివాహాలకు హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని దీవెనలతో నూతన సెంటర్ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో విమర్శించాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు, కుటుంబ సభ్యులకు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పీ ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో సమ్మర్ కోచింగ్ ప్రారంభం

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రిన్సిపాల్ శ్రీదేవి



**పర్వతగిరి, 13 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల విద్యా ప్రతిభాభివృద్ధి లక్ష్యంగా సమ్మర్ కోచింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేయకుండా, భవిష్యత్‌లో ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఈ సమ్మర్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై పట్టు పెంపొందించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, జనరల్ నాలెడ్జ్, గణితం, సైన్స్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కోచింగ్ కొనసాగుతోందని, విద్యార్థులకు సందేహ నివృత్తి తరగతులు, ప్రాక్టీస్ టెస్టులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యను పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఇది తోడ్పాటుగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో తరగతులకు హాజరవుతూ తమ భవిష్యత్ లక్ష్యాల సాధనకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి పిలుపునిచ్చారు.

## డిసి తండా నూతన దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు



**వర్ధన్నపేట మే 13, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు డిసి తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, తండావాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. దేవాలయాలు సామాజిక సమైక్యతకు ప్రతీకలని, గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా సమానంగా కొనసాగాలని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి–రాజేందర్, 6వ వార్డు కౌన్సిలర్ మాలోతు దేవేందర్, 1వ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపారావు, 4వ వార్డు కౌన్సిలర్ నునావత్ కమ్లి–కీమా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న, అన్వర్, రజిత, తారాబాయి, శ్రీకాంత్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తండావాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ రిటైర్డ్ అధికారి ధరణికోట దయాసాగర్‌కు శ్రద్ధాంజలి



**హనుమకొండ మే 13 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ దేవాదాయ ధర్మాదాయ శాఖలో డివిజన్ పరిశీలకునిగా విధులు నిర్వహిస్తున్న డి. అనిల్ కుమార్ తండ్రి, దేవాదాయ శాఖ రిటైర్డ్ అధికారి ధరణికోట దయాసాగర్ గారు గత సంవత్సరం మృతి చెందిన విషయం తెలిసిందే. వారి సంవత్సరీకాన్ని పురస్కరించుకుని బుధవారం వారి నివాసానికి వెళ్లిన అధికారులు, ఉద్యోగులు దయాసాగర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ, దయాసాగర్ గారు దేవాదాయ శాఖలో నిజాయితీగా సేవలందించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రత్నాకర్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ కుమారస్వామి, వేయి స్తంభాల దేవాలయం జూనియర్ అసిస్టెంట్ మధుకర్, అర్చకులు సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి తిరుమల దేవి





**హనుమకొండ మే 13 (ప్రజా జ్యోతి) :** హనుమకొండలోని చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయాన్ని బుధవారం హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి తిరుమల దేవి దర్శించుకున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు ఆమె తన భర్త శేషగిరి రావు, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆలయానికి విచ్చేశారు.

వరంగల్ జిల్లా జడ్జిగా, హైకోర్టు రిజిస్ట్రార్‌గా సేవలందించిన తిరుమల దేవి ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు దేవాదాయ ధర్మాదాయ శాఖ సంప్రదాయం ప్రకారం ఆలయ కార్యనిర్వాహణాధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఉత్తిష్ఠ గణపతి దర్శనం కల్పించి, రుద్రేశ్వర స్వామి గర్భగుడిలో వారి గోత్రనామాలతో ఏకబిల్వ దళార్చన నిర్వహించారు. తర్వాత ఆలయ నాట్య మండపంలో తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చారిత్రక విశిష్టతను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా జస్టిస్ తిరుమల దేవి మాట్లాడుతూ తాను అనేక సందర్భాల్లో ఈ దేవాలయాన్ని సందర్శించి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకున్నానని తెలిపారు. దేవాలయాలు సమాజ హితం కోసం కేంద్రాలుగా నిలవాలని, పురాతన ఆలయాల్లో పూజలు నిర్వహించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. కాకతీయుల చరిత్ర ఘనతను కొనియాడారు.

## మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మకు సన్మానం



**మోత్కూరు, మే 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలిగా కాసోజు శంకరమ్మను నియమించడం పట్ల పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పొడిచేడు గ్రామంలోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాట తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి త్యాగాన్ని గుర్తించి ఆమె తల్లి శంకరమ్మను ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడంతో తనతో పాటు పొడిచేడు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. శంకరమ్మ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

## బత్తిని హనుమంతుకు ఘన నివాళులు





**మోత్కూరు, మే 13 (ప్రజా జ్యోతి) :** పనకబండ మాజీ సర్పంచ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ సింగల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని హనుమంతు గుండె పోటుతో మృతి చెందారు. బుధవారం ఆయన పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోన్నె బోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, తీపిరెడ్డి మెగారెడ్డి, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోంమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, పానుగుల్ల విష్ణుమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి , మాజీ సర్పంచ్లు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, ఎలుగు సోమయ్య, నాయకులు పోన్నెబోయిన నరసయ్య, పైళ్ల బుచ్చయ్య, పోన్నెబోయిన అంజయ్య, బత్తిని అంజయ్య, పోన్నె బోయిన మచ్చగిరి, పైళ్ల రమేష్, బత్తిని మహేష్, కనేబోయిన లింగం, వల్లందాస్ బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీత స్వామికి సన్మానం



**ఆలేరు మే 13 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానం చేసిన ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామిని బుధవారం దళిత బాంధవు బహు జనా వర్గాల ఆశజ్యోతి పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రముఖులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గరిడేపల్లికి నూతన ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్ బాధ్యతలు



**గరిడేపల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని ఆత్మకూరు(ఎస్) పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా సేవలందించిన ఆయన,బదిలీపై గరిడేపల్లికి నియమితులయ్యారు.2012 బ్యాచ్‌కు చెందిన శ్రీకాంత్ గౌడ్ తన సేవలను నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్సైగా ప్రారంభించారు. అనంతరం పెన్‌పహాడ్ ఎస్సైగా,ఆత్మకూరు (ఎస్) పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి సమస్యను చట్టపరంగా,పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మండలంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు.

## ట్రాన్స్ జెండర్ కస్తూరిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఆలేరు, మే 13 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని గుట్ట మండలానికి చెందిన ట్రాన్స్ జెండర్ కస్తూరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆలేరు మండలానికి చెందిన ట్రాన్స్ జెండర్ అంబిక డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ కుటుంబాన్ని ఒక మహిళ తరచూ దాడులు, బెదిరింపులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "నాకు రాజకీయ పలుకుబడి ఉంది, నేను ఆర్మీ, పోలీస్ శాఖలకు చెందినవాణ్ని" అంటూ అసభ్య పదజాలంతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. అంతేకాకుండా ప్రాణహాని కలిగించేలా బెదిరింపులు చేస్తున్నట్లు తెలిపారు.గుట్ట మండలానికి చెందిన కస్తూరి తమపై అనవసర ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నారు. తాము స్థానికంగా ఉంటూ బిక్షాటన చేసుకుని జీవనం సాగిస్తున్నామని, తమకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవని స్పష్టం చేశారు. సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి తమకు రక్షణ కల్పించడంతో పాటు కస్తూరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబిక విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలభిషేకం





**ఆలేరు మే 13 (ప్రజా జ్యోతి) :** గత కొద్ది రోజులుగా ఇబ్బందుల్లో ఉన్న నల్గొండ రంగారెడ్డి మదర్ డైరీని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డైరీ సమస్యను తీసుకెళ్లి పాడి రైతులను డైరీ కార్మికులను కాపాడునుందుకు చేసిన కృషివల్లే మదర్ దేరికి 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడంపై ఐ ఎన్ టి యు ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ఐఎన్టీయూ జిల్లా నాయకులు ఆలేటి అనిల్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు మరియమ్మ, ఆంజనేయులు, సరిత, సంపత్, నీరజ, నాయకులు ముదిగొండ శ్రీకాంత్, ఉట్కూరి సురేష్, వానరాశి మార్క్, సాగర్ రెడ్డి, శ్రీకాంత్, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యం సాధించటానికి పెళ్లి, పిల్లలు అడ్డు కాదని నిరూపించిన మర్రి సునీత



**పాలకవీడు, మే 13(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి, పెళ్లి అడ్డు కాదు అని నర్సింగ్ ఉద్యోగం సాధించిన మహిళ మర్రి సునీత నిరూపించారు. సూర్యపేట జిల్లా పాలకీడు మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మర్రి బాలచౌరి నీలమ్మ నాలుగో కుమార్తె మర్రి సునీత నర్సింగ్ ఉద్యోగం సాధించడం జరిగింది. అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా నిన్న హైదరాబాద్ లో ఉద్యోగ నియామక పత్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఐటి మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. కృషి పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు అని పెళ్లయి ఇద్దరు పిల్లలున్నా కూడా బాగా కష్టపడి చదివి నర్సింగ్ ఉద్యోగం పొందడం చాలా సంతోషంగా ఉంది అని మర్రి సునీత తెలపడం జరిగింది. నాకు ఉద్యోగం రావడానికి మా భర్త రేఖల శ్రీను సహకారం కూడా చాలా ఉంది అని అన్నారు. ఉద్యోగాల అన్వేషణ కోసం కష్టపడే వాళ్ళ నిబద్ధత చదివితే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చు అని అన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి





**- టిడబ్ల్యూఐజేయూ జిల్లా యూనియన్ అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు**

**కోదాడ టౌన్, మే 13 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, వారి హక్కుల సాధనకు సంఘం అండగా నిలుస్తుందని టిడబ్ల్యూఐజేయూ జిల్లా యూనియన్ అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు పేర్కొన్నారు. కోదాడలో నిర్వహించిన టిడబ్ల్యూఐజేయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోలా నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు.ప్రస్తుతం మీడియా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, జర్నలిస్టుల భద్రత, సంక్షేమం, గుర్తింపు కార్డులు, ఆరోగ్య సదుపాయాలు, గృహ స్థలాలు వంటి అంశాలపై సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తోందని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని, అందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ టిడబ్ల్యూఐజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, బాదే రాము, సలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్, దిశ వాసు, మేకపోతుల వెంకటేశ్వర్లు, కోటా రాంబాబు, లావుడియా రమేష్, దాచేపల్లి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## దాచారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా !

**బి దాచారం సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం**



**మోత్కూరు, మే 13 (ప్రజా జ్యోతి) :** దాచారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని గ్రామ సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన తనను ప్రజలు 799 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు గ్రామంలోని పదికి పది వార్డులలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులను గెలిపించి తమ బాధ్యతను మరింత ప్రజలు పెంచారని తెలిపారు. ఇది జిల్లాలో రికార్డు అని ఆమె పేర్కొన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు, మహిళా సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, పీహెచ్సీ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి మరొక 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. వీటి పనులను తాము త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామంలోని రైతులు ప్రతి ఏటా తాము పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వ భూమిలో శాశ్వత ఐకెపి సెంటర్ ను తన హయాంలో చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇవి అన్నీ కూడా ప్రజల ఆశీస్సులతోనే తాను చేయగలుగుతున్నానని వినమ్ర పూర్వకంగా తెలిపారు. దాచారం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని పంచాయతీలను ఇలాంటి డిపాజిట్లు పెట్టకుండా ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. డిపాజిట్లు అనే సంస్కృతికి తాను పూర్తి వ్యతిరేకమని అన్నారు. గ్రామాల్లో ప్రజలు స్నేహపూర్వకంగా ఉండాలని సమస్యలు ఏమైనా వస్తే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలన్నదే తన అవిమతమన్నారు. అలా కాదు... కోర్టులు, కేసులు అంటే సమయం వృధా అవ్వడంతో పాటు మనశ్శాంతి కోల్పోతారు అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. తమ గ్రామంలో 2500 పై చిలుకు ప్రజలు ఉన్నారని ఇందులో ఓటర్లు 1996 మంది ఉన్నారని తెలిపారు. పేద ప్రజల కష్ట, సుఖాల్లో తాను ఎప్పుడూ ముందుంటానని ఆమె పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకున్నా పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. దాచారం సర్పంచ్ గా అవకాశం కల్పించిన ప్రజల రుణాన్ని తీర్చుకోవడానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## బడి మనదే బాధ్యత మనదే

**ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేద్దాం: సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**



**తుంగతుర్తి, మే 13,(ప్రజా జ్యోతి) :** బడి మనదే బాధ్యత మనదే, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి చేయాలని పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించిన నియోజకవర్గ సర్పంచ్ ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని అందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. సర్పంచులు విధిగా పాఠశాలలను సందర్శించి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు రాత పుస్తకాలు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్, 24 వస్తువులతో కూడిన కిట్లను అందజేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిన లింగయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జిల్లా సెక్టోరియల్ అధికారులు హరికృష్ణ సూర్యనారాయణ, పలు మండల విద్యా ధికారులు, రాములు నాయక్, బాలు నాయక్, శాంతయ్య ప్రభాకర్, రవికుమార్ తో పాటు అన్ని గ్రామాల సర్పంచులు, తిరుమలగిరి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరద్ను వెంటనే అరెస్టు చేయాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు పెరుమాల సతీష్**



**పాలకవీడు, మే 13(ప్రజా జ్యోతి) :** కేంద్ర సహాయక మంత్రి కొడుకు మైనర్ అమ్మాయిని అత్యాచారం చేసి పారిపోవడమనేది చాలా సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుధవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ చిత్రపటాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. బండి భగీరథ ఒక మైనర్ అమ్మాయికి మద్యం తాగించి మూడుసార్లు అత్యాచారం చేసి ఆ అమ్మాయిని చిత్రహింసలకు గురి చేయడం చాలా సిగ్గు తప్పిన పని అని అన్నారు. ఈ దేశంలో బిజెపి పార్టీ నాయకులు చెప్పేదేమో సారంగా నీతులు దూరేదేమో సాని కొంపలు అనే సామెతను గుర్తు చేస్తున్నారు అని ఈ బీజేపీ నాయకులని ఎద్దేవా చేశారు. కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడే అత్యాచారాలకు పాల్పడుతుంటే సామాన్యులు వాళ్ల బాధను ఇక ఎవరికి చెప్పుకుంటారు అని వాపోయారు. సొంత కొడుకుని అదుపులో పెట్టుకోలేని వ్యక్తి ఈ దేశ ప్రజల స్థితిగతులు నీకు ఎం అర్థమవుతాయని అన్నారు. కేంద్రమంత్రి కొడుకే ఐదు రోజుల నుండి కనబడటం లేదు అంటే సామాన్యుల పిల్లలు కనపడకుండా పోతే ఎన్ని నెలలకు, ఎన్ని సంవత్సరాలకు దొరుకుతారనేది ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేయడం కేవలం ఈ తెలంగాణ రాష్ట్రం లోనే నిరూపితమవుతుందని ఈ బండి భగీరదని అరెస్ట్ చేయకపోవడానికి కారణాలే ఈ రెండు జాతీయ పార్టీల కలయికని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి భగీరథుని ఎక్కడ ఉన్నా సరే వెంటనే అరెస్టు చేసి జైలుకు తోలాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగయ్య, వెంక రెడ్డి,మరియదాసు, వెంకన్న,నాగేష్, క్రాంతి .వీరబాబు. సిద్దు. రవి వెంకటి, అశోక్,సిద్ధిక్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల ఏర్పాటు అభినందనీయం

**- మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావు**



**భువనగిరి,మే 13 (ప్రజాజ్యోతి) :** భువనగిరిలో మండలంలోని ముత్తిరెడ్డి గూడెంలో 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసినభువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మార్కెట్ కమిటీ,చైర్మన్ కనకుంట్ల రేఖ బాబు రావు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి,జిల్లాప్రాంత ఆడ బిడ్డలకు స్థానికంగా నర్సింగ్ విద్యను అందుబాటులోకి తెచ్చిన ఘనత ఎమ్మెల్యే ది అని అన్నారు. అదే విధంగా ఈ కళాశాల ద్వారా భవిష్యత్తులో జిల్లాకు నైపుణ్యం కలిగిన నర్సులు అందుబాటులోకి వస్తారని అన్నారు.విద్యా,వైద్య రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు.అలాగే నర్సింగ్ కళాశాల భువనగిరి ప్రాంత,చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపో తుందని భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసి,విద్యార్థినులకు అందు బాటులోకి తీసుకురావాలని భువనగిరి నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనీ అన్నారు.



## ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

**ఆలేరు మే 13 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నల్లగొండ రంగారెడ్డి జిల్లాల మధుర దేరిని ఎన్డి డీబిలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో 10 కోట్ల రూపాయలను పాడి రైతులకు అందించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్, డైరెక్టర్లు నాయకులు మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, పిఎస్ఎస్ వైస్ చైర్మన్ బాలయ్య, పట్టణ అధ్యక్షుడు కొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు యాదగిరి, ఉప్పలయ్య, మహేందర్, ఇస్తారి, విటల్, లింగం, నరసయ్య, రాజయ్య, సత్యనారాయణ శ్రీశైలం రవీందర్ శ్రీశైలం, స్వామి, అశోక్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



రుద్రూర్, మే 13 (ప్రజా జ్యోతి ) : రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజానాయకుడు రైతు బాంధవులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ కృషి వల్ల రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిస్సార్, నాయకులు మాజీ జడ్పిటీసి నారోజి గంగారాం, పత్తి రాము, దిశ కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు పార్వతి ప్రవీణ్, షేక్ ఖాదర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వారోత్సవాల సందర్భంగా ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలన చేసిన మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ ఇలియాస్ అలీ



ప్రజా జ్యోతి బోధన్ మే. 13.. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ లో ఈరోజు విద్యాశాఖ అధికారి లింగయ్య గారిఆధ్వర్యంలో విద్య వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ల వర్క్ షాప్ ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ మండలాల విద్య శాఖ అధికారులు అలాగే బోధన్ ఎండిఓ కిషోర్ కుమార్ ఉపాధ్యాయులు గ్రామ సర్పంచులు కౌన్సిలర్లు వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్ అందరూ హాజరయ్యారు ప్రతి గ్రామంలో సర్పంచ్ తన వంతు బాధ్యతగా బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య ఉందని అక్కడికి పిల్లలు వెళ్తున్నారు అలా వెళ్ళనీయకుండా గ్రామ సర్పంచ్ తన వంతు బాధ్యతగా ఉపాధ్యాయులకు సపోర్ట్ చేస్తే గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాల లో చేర్పిస్తే యూనిఫామ్స్ షూస్ ఫుడ్ టెస్ట్ బుక్స్ అన్ని ప్రభుత్వమే భరిస్తుంది ప్రభుత్వ పాఠశాలలో బీఈడీ చేసిన టీచర్లు ఉంటారు కాబట్టి విద్యార్థులు తమ గ్రామాన్ని దాటి వెళ్ళకూడదని ఉద్దేశంతో ఈ విద్య వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించామని ఎంఈఓ అన్నారు.

# బోధన్ డివిజన్లోని ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో గడ్డివాముకు నిప్పంటించిన దుండగులు



ప్రజా జ్యోతి బోధన్. మే. 13.. బోధన్ డివిజన్లోని ఎడపల్లి మండలము పోచారం గ్రామంలో బుద్ధులని దుండగులు గడ్డివాముకు నిప్పంటించిన ఘటన కలకలం రేపింది గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ గడ్డివాము ఒక్కసారిగా భారీగా మంటలు చెల్లరేగడంతో స్థానిక ప్రజలు భయంతో గురయ్యారు మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని పంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు గడ్డివాము రూపంలోని నివాస గృహాలు వాహనాలు ఉండడంతో పెద్ద ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందని స్థానిక అప్రమత్తంగా పెను ప్రమాదం తప్పిందన్నారు ఆంత్రాన్ని వ్యక్తం చేస్తున్నారు దొంగలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

# ప్రారంభమైన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

– మొదటి రోజు ఇద్దరు విద్యార్థుల గైర్హాజరు



నాగిరెడ్డి పేట్,మే13(ప్రజాజ్యోతి): నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి.దీంతో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, 2:30 నుంచి రూ.5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు మొదటి రోజున 72 మంది విద్యార్థులకు గాను 70 మంది పరీక్షకు హాజరు కాగా,ఇద్దరు గైర్హాజరయ్యని,ద్వితీయ సంవత్సరం పరీక్షకు 15మంది విద్యార్థులకు గానూ 15మంది హాజరైనట్లు సూపరిండెంట్ వినోద తెలిపారు.మొదటి రోజు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులతో ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను గేటు బయటనే చెకింగ్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# బాన్సువాడ ఆర్డీవోగా ఏ రవీందర్ రెడ్డి

కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి) బాన్స్వాడ ఆర్డిఓ గా ఏ రవీందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.



# భక్తి పారవశ్యంలో రాజరాజేశ్వర స్వామి యంత్ర ప్రతిష్ఠాపన



సదాశివనగర్, మే 13 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రతిష్ఠాపన ఐదు రోజుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 10:30 నిమిషాల కు యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠాపన, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఆలయంలో ఉదయం 9:30 నిమిషాలకు పార్వతి– రాజరాజేశ్వర స్వామి కల్యాణోత్సవం వైదిక నిర్వాహకులు పాలోజ్జుల శ్రీనివాస్ శర్మ. ఆధ్వర్యంలో నిర్వహించరు. గ్రామంలో వాడవాడన విగ్రహాల ఊరేగింపు నిర్వహించరు. అనంతరం విద్యార్థుల సంప్రదాయ నృత్య కార్యక్రమలు భక్తులను ఆకర్షింప చేశాయి. ఈ నెల 15న ఉదయం గంగ మాతకు బోనాల సమర్పణ, తెప్పోత్సవం, సాయంత్రం గ్రామ దేవతలకు ( అమ్మ వార్ల )కు బోనాల సమర్పణ నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సాహ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



# ప్రతినెలా 100కు పైగా ఫోన్ల రికవరీ

- ఈ ఏడాది ఇప్పటివరకు 79 లక్షల విలువైన 499 ఫోన్లు స్వాధీనం
- గడిచిన 30 రోజుల్లోనే 19 లక్షల విలువైన 115 మొబైల్స్ రికవరీ చేసిన ప్రత్యేక బృందం
- ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4780 మొబైల్ ఫోన్లను గుర్తించి, రూ. 7.64 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగించిన కామారెడ్డి పోలీసులు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి) సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా, అందులో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు మరియు కీలకమైన డేటా కూడా ఉంటాయని ఎస్పీ తెలిపారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఇన్స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందన్నారు. గణాంకాలను వెల్లడిస్తూ, గత ఏడాదిలోనే సుమారు 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లో 19లక్షల విలువైన 115 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. అలాగే సిఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4780 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు 7.64 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని అభినందించారు. చివరగా, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, సిమ్ కార్డును బ్లాక్ చేసి ఋఋ.ఎవఐతీ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. మొబైల్ ద్వారానే సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున గుర్తుతెలియని లింకులు మరియు కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన మొహమ్మద్ ఇలియాస్





కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి) కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండలం భవానిపేట తండాలో నిర్వహించిన శ్రీ శ్రీ జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు, యువత, మహిళలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ, భవానిపేట తండాలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన చూపిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.సమాజంలో ఐక్యత, సేవా భావం, పరస్పర గౌరవం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. తండా ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం పట్ల నమ్మకం ఉంచి సహకరించాలని కోరారు.యువత సమాజ సేవలో ముందుండాలని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే సమాజం బలపడుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాసరెడ్డి, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, నౌసి లాల్ నాయక్, స్థానిక సర్పంచులు, బాశెట్టి నాగరాజ్, కొయ్యల భూమయ్య, అంజయ్య, జగడం నరసింహులు గోపాల్ రెడ్డి, మజార్, ఇంతియాజ్, సమరసింహారెడ్డి, తిరుపతి గౌడ్, గంగయ్య, రాజు, రవీందర్ రెడ్డి, పెరమండ్ల నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు బోధన్ విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలు: సర్పంచ్ కౌన్సిలర్



ప్రజా జ్యోతి బోధన్. మే. 13.. బోధన్ పట్టణంలోని ల్యాండ్స్ క్లబ్లో విద్యా వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగ మండలాల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచులు కౌన్సిలర్లు అందరూ హాజరై విద్యా వారోత్సవాల సర్పంచ్ కౌన్సిలర్ వర్క్ అందరు పాల్గొని గ్రామాలలో ఉన్న సర్పంచులు తన వంతు బాధ్యత తీసుకొని గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఈ వంతు బాధ్యత తీసుకొని మాకు సపోర్ట్ చేయాలని ప్రైవేటు విద్యా సంస్థలకు పంపకూడదని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ షూస్ మరియు బిఈడి డి ఈ డి చేసిన ఉపాధ్యాయుల ద్వారా ఎడ్యుకేషన్ నడుస్తుంది కాబట్టి దయచేసి గ్రామంలో ఉన్న సర్పంచులు గాని పట్టణంలో ఉన్న కౌన్సిలర్లు గాని ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపే విధంగా తల్లిదండ్రులకు మచ్చ చెప్పాలని ఒక్కొక్కరు తమ వంతు బాధ్యతగా తీసుకొని మా ఉపాధ్యాయ బృందానికి సపోర్ట్ చేస్తారని విద్యశాఖ అధికారులు మండల పరిషత్ అధికారులు. లింగయ్య అన్నారు అలాగే సమ్మర్ క్యాంప్ బోధన్ కళాశాలలో నిర్వహిస్తుంది ఈ సమ్మర్ క్యాంప్ కి మన ప్రభుత్వం ఒక్క కోటి 66 లక్షల. 50వేల రూపాయలను ఖర్చు చేస్తుంది విద్యార్థులందరూ బాగా చదివి పాస్ కావాలని విద్యాశాఖ అధికారి లింగయ్య అన్నారు విద్యా వారోత్సవాల కార్యక్రమనీ కి ముఖ్యఅతిథిగా బోధన్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ బోధన్ ఎంపీడీవో కిషోర్ కుమార్ వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వచ్చిన గ్రామ సర్పంచులకు కౌన్సిలర్లకు ఉపాధ్యాయులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# బోధన్ ట్రాఫిక్ క్రైమ్ సైబర్ నేరాలపై చిత్రాల ద్వారా అవగాహన




ప్రజా జ్యోతి బోధన్. మే.13 నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రహరి గోడ పై ట్రాఫిక్ నియమ నిబంధనలను అవగాహన కలిగించే ట్రాఫిక్ విషయాలపై అవగాహన కలిగించే చిత్రాలను గోడ పై గీయించారు విచిత్రాలను అవార్డు గ్రహీత సమీర్ రూపొందించినరు సైబర్ క్రైమ్ డ్రగ్స్ చేంజ్ స్నాచింగ్ రోడ్డు భద్రత ట్రాఫిక్ విషయాలపై ప్రజలకు తెలియజేసే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు సి. ఐ వెంకటనారాయణ తెలిపారు

# రైతు కష్టాన్ని మిల్లర్ల పాలు చేయనివ్వం

– కమ్మర్‌పల్లిలో ధాన్యం కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) మే 13 : బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం కమ్మర్‌పల్లి మండలంలోని కోనసముందర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా కల్లాల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి, ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచే జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, ధాన్యం సేకరణలో జరుగుతున్న జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసముందర్ కేంద్రంలో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని, ప్రస్తుతం వస్తున్న రెండు లారీలు ఏమాత్రం సరిపోవని, వెంటనే లారీల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. నిజాంబాద్‌లోని భువనేశ్వర్ రైస్ మిల్లు వారు క్వింటాలుకు 43 కిలోల చొప్పున అడుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇది నిబంధనలకు విరుద్ధమని, కేవలం 41.5 కిలోల చొప్పున మాత్రమే ధాన్యం సేకరించాలని అధికారులను ఆదేశించారు. బషీరాబాద్ కేంద్రంలో ఇప్పటివరకు కేవలం 20 శాతం ధాన్యం మాత్రమే లిఫ్ట్ అయిందని, మిగిలిన 80 శాతం ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో కలెక్టర్ గారు ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది రోజుల్లోగా సేకరణ పూర్తి చేయాలని కోరారు. ధాన్యం రవాణాకు ఆటంకం కలగకుండా ఉండటానికి అవసరమైతే మట్టి తరలించే వాహనాలను కూడా ఉపయోగించాలని, ట్రాన్స్‌పోర్టర్ల నిర్లక్ష్యంపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను తరుగు లేకుండా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలని, వర్షాల ముప్పు పొంచి ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన ధాన్యం తరలింపు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టెల అందజేత

– టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి ప్రతినిధి మే 13. (ప్రజాజ్యోతి) బుధవారం కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో పాల్వంచ మండల్ భవానిపేట గ్రామానికి చెందిన పాతూరి చంద్రకళ – పర్ష గౌడ్ కూతురు (లక్ష్మి భవాని) పెళ్లికూతురి తల్లి మరియు,కుటుంబ సభ్యులు ఇంట్లో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టెలు స్వయంగా పెళ్లికూతురు ఇంటికి వెళ్లి పుస్తె మట్టెలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి,జూలూరి సుధాకర్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, సాయిబాబా, శంకర్రావు,బల్ల శ్రీనివాస్ అరుణ్, ఉన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 13 :** పాపన్నపేట్ మండలంలోని కుర్తివాడ గ్రామంలోని జనగణన 2027 ను తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. జనగణన 2027లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలోని కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను అధికారులు నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, గృహ జాబితా కార్యక్రమం భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసిపి ఓ జన గణన అధికారులు ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**అల్లాదుర్గం మే 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. జనగణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం జనగణన 2027 ను తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సెస్ నిర్వహించబడుతుందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పుడు 16వ జన గణన చేపడుతుందని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సెస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని ఇందులో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరు సమాచారం దాచి పెట్టకూడదని స్పష్టం చేశారు. జనగణన రెండు దశల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టే ఇండ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు స్వీకరిస్తామని అన్నారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కలెక్షన్, ఫోన్, ఇంటర్నెట్ ,తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని, మొత్తం 13 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్ గా భద్రపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఏపిఎం రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కలిసి పనిచేయాలి

– మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట, మే 13, (ప్రజాజ్యోతి):**హుస్నాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేయాలని నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జనరల్ కేటగిరీలో పున్న లావణ్య, భూక్యా సరోజన కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కాగా, మైనార్టీ విభాగంలో మహమ్మద్ హసన్ లాల్ ఎన్నికయ్యారు. మరో కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక భిన్నాభిప్రాయాల నేపథ్యంలో పెండింగ్‌లో ఉంచారు. ఏకాభిప్రాయం కోసం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికైన సభ్యులతో కమిషనర్ మల్లికార్జున్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ వారిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు హుస్నాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎన్నిక ప్రక్రియలో సహకరించిన 20 మంది కౌన్సిలర్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మతో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కొనుగోలు ప్రక్రియ

– మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట, మే 13, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అంచనాలకు మించి 4 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరి దిగుబడి వచ్చిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 427 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 390 కేంద్రాలు ప్రారంభించి, 1 లక్ష 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు తెలిపారు. జిల్లాలోని 54 రైస్ మిల్లుల్లో ప్రస్తుతం వెయ్యి మంది హమాలీలతో ధాన్యం అన్‌లోడింగ్ జరుగుతోందని, మరింత వేగవంతం చేయడానికి అదనంగా మరో వెయ్యి మంది హమాలీలను నియమించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక గ్రామాల హమాలీలను మహిళా సంఘాల సహకారంతో వినియోగించుకోవాలని తెలిపారు. తేమ శాతం సరైన స్థాయిలో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించి అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు వాహనాల కొరత రాకుండా పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏ కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం నిల్వ ఉ ఒడకూడదన్నారు. మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలనాధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు సమన్వయంతో పనిచేయాలని, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఎస్సై, ఐకేపీ ఏపీఎంలు, పీఏసీఎస్ సీఈవోలు ప్రతిరోజు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, ఏసీపీలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిరోజు ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహిస్తున్నారని, రోజుకు 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తే పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ, జిల్లాలో 4 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ లక్ష్యంగా కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 250 లారీలు, 200 ట్రాక్టర్లతో ధాన్యం రవాణా జరుగుతోందన్నారు. జిల్లాలో 46 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి రాగా, ఇప్పటివరకు 24,500 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వివరించారు. సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, మిరుదొడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీల్లో మొక్కజొన్న కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు . ఈ సమావేశంలో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఆర్డీఓ జయదేవ్ ఆర్య, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

– చందాపూర్‌లో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి







**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 13 :** జిల్లా లోని చిన్న శంకరంపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులను అభినందించారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం చందంపేట్ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సురేష్ వివాహము మండల కేంద్రంలోని రాధాస్వామి ఫంక్షన్ హాల్ లో అదే అదేవిధంగా శంకరంపేట్ బిఆర్ఎస్ కార్యకర్త హేమ.నర్సింలు కుమార్తె వివాహం కూడా మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,పట్టణ అధ్యక్షులు హేమ చంద్రం, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్ గౌడ్, సర్పంచ్ లు చెన్నైగౌని కృష్ణా గౌడ్, ఇమ్మడి నరేష్, నాయిని ప్రవీణ్, మాజీ సర్పంచ్ సుంకరి కుమార్ గౌడ్, మంచాల లక్ష్మణ్, తాటికొండ శ్రీలత స్వామిరాజ్, పడాల రమాదేవి శ్రీనివాస్, మండల నాయకులు యేమ చంద్రం, యేమ శ్రీనివాస్, యెల్లోళ్ల నవీన్, ఆలూరి రవి, , శేరి స్వామి, , చెన్నైగౌని శేఖర్ గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు శివరాములు, సత్యనారాయణ, పోతరాజు రాజు, పోతారాజు శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగిలి బర్రె మృతి

రైతుకు లక్ష రూపాయల నష్టం



**కొండపాక మే 13 (ప్రజా జ్యోతి):**–కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం గ్రామానికి చెందిన రైతు బుర్ర అశోక్ గౌడ్ బర్రె విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బర్రె మేత మేస్తూ వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో రైతుకు సుమారు లక్ష రూపాయలకుపైగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. బర్రె మృతి చెందడంతో రైతు బుర్ర అశోక్ గౌడ్ కన్నీటి పర్యంతమయ్యారు. తమ కుటుంబానికి ఇది తీవ్ర ఆర్థిక నష్టమని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని ఆయన వేడుకుంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని కోరుతున్నారు.

## హైబ్రిడ్ పంటలో సిరి సీడ్స్ 2288 నెంబర్ వన్

– సిరి సీడ్స్ ఆధ్వర్యంలో 2288 స్టార్ రైతు క్షేత్ర ప్రదర్శన





**గజ్వేల్ మే 13(ప్రజా జ్యోతి):** నాణ్యమైన విత్తనాలు రైతు నమ్మకం అధిక దిగుబడే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిరి సీడ్స్ 2288 అని సిరి సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి,సౌత్ జోనల్ మేనేజర్ అశోక్ కుమార్ అన్నారు. గజ్వేల్ మండలం క్యాసరం గ్రామంలో సిరి సీడ్స్ ఆధ్వర్యంలో 2288 స్టార్ రైతు ప్రదర్శన క్షేత్రం రైతు బాలకృష్ణ రెడ్డి పొలంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది రైతులు హాజరై పంటను పరిశీలించారు. సిరి సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి సౌత్ జోనల్ మేనేజర్ అశోక్ కుమార్ హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంట విశేషాలను వివరించారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లా ఏరియా మేనేజర్ ఆంజనేయులు బృందం పాల్గొన్నారు. 2288 స్టార్ హైబ్రిడ్ పంటలో అద్భుతమైన మొక్క పెరుగుదల,సమానమైన కంకి నిర్మాణం,అధిక గింజ నాణ్యత,బలమైన కాండం అధిక దిగుబడి సామర్థ్యం రైతులను ఎంతో ఆకట్టుకున్నాయి. పంటను పరిశీలించిన రైతులు 2288 స్టార్ హైబ్రిడ్ పనితీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే సీజన్‌లో పెద్ద ఎత్తున సాగు చేస్తామని తెలిపారు. సిరి సీడ్స్ సంస్థ 2001లో స్థాపించబడి, 2026 నాటికి విజయవంతంగా 25 వసంతాలు పూర్తి చేసుకొని రజతోత్సవాలను ఘనంగా జరుపుకుంటోందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు,రైతు నమ్మకం,అధిక దిగుబడే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిరి సీడ్స్ నేడు రైతుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలియజేశారు. రైతులు తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

– కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, మే 13, (ప్రజాజ్యోతి)** :ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, సంగునూరు మండలం ముంద్రాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఏఎంసీలలో మక్కల కొనుగోళ్లు కూడా వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. తేమ శాతం సరైన స్థాయిలో ఉండి లిఫ్టింగ్‌కు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని లారీలు వచ్చే వరకు వేచి చూడకుండా, స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్లు మరియు ఇతర వాహనాల ద్వారా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, కుండలలో తాగునీరు, తాలు తీసే యంత్రాలు, వేయింగ్ మిషన్లు, టార్పాలిన్ కవర్లు, దారాలు, గన్ని బ్యాగులు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మిల్లుల్లో ధాన్యం దిగుమతిలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

– మంత్రి వివేక్ వెంకటస్వామి



**కొండపాక మే 13 (ప్రజా జ్యోతి):–** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు. బుధవారం సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లిలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు, బోడ్రాయి ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 2500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని స్థానిక నాయకులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులు వినతి చేయగా, అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రిని స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విరుపాక శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లం కనుకవ్వ, ముద్దపూర్ సర్పంచ్ తూం శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ దోంతి సత్యం, పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్, మాజీ సర్పంచ్ కాసం నవీన్, మాజీ ఎంపిటిసీ ఇండ్ల కనకయ్య, పిఏసీఎస్ డైరెక్టర్ సిర్వోజి నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివలింగు కృష్ణమూర్తి, రెడ్డమైన రవీందర్, కొంతం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

– డీజీపీ సివి ఆనంద్




**సిద్దిపేట, మే 13, (ప్రజాజ్యోతి):** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు ఆదేశించారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రధాన రహదారులు, జిల్లాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో చట్టవ్యతిరేక, రెచ్చగొట్టే, అసత్య ప్రచారాలపై నిరంతర నిఘా ఉంచి, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ జిల్లా పరిధిలోని అన్ని ప్రవేశ మార్గాల్లో 24 గంటల చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బందితో పాటు వెటర్నరీ సిబ్బందిని కూడా నియమించి అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చట్టవ్యతిరేక, అసభ్యకరమైన, అసత్య సమాచారాన్ని ప్రచారం చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండుగను అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, మత సామరస్యం, శాంతియుత సహజీవనంతో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా, అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, సిద్దిపేట డివిజన్ ఏసీపీ రవీందర్ రెడ్డి, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐలు, వెటర్నరీ , మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసరా ఇచ్చి ఆదుకోండి!

- రోడ్డుపైన ఎమ్మెల్యే కోసం ఎదురుచూసిన దివ్యాంగురాలు
- ఇందిరమ్మ ఇల్లు, ఆసర పెన్షన్ మంజూరు చేయాలని మొర పెట్టుకున్న దివ్యాంగురాలు
- కాన్వాయ్ ని నిలిపి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి



**తాండూరు మే 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం మల్ రెడ్డి పల్లి రోడ్డు పక్కన కూర్చొని ఓ దివ్యాంగురాలు సహాయం చేయాలని కోరుతున్న ఆ మహిళను తన వాహనంలోనుంచి గమనించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెంటనే తన వాహనాన్ని నిలిపి దివ్యాంగురాలైన మహిళ వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దీంతో మనోవేదనతో ఆ మహిళ తనకు దివ్యాంగ (ఆసరా)పింఛన్ మంజూరు చేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు కావాలని ఎమ్మెల్యేకు విన్నవించింది. ఆమె సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హత ప్రకారం దివ్యాంగ పింఛన్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్న తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ ఆయన సేవాభావాన్ని చాటుకున్నారు. దీంతో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఎమ్మెల్యే స్పందన పై కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు,మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రొయ్యల నాగరాజ్,స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఆదర్శ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

- ఈనెల 25 నాటికి దరఖాస్తులు సమర్పించాలి
- రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏకైక కళాశాల
- తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి







**తాండూరు మే 13 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల (పియం శ్రీ)లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు మండలం జినుగుర్తి గేటు సమీపంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం 2026-2027 లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందడానికి అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యంగా ఎంపీసీ, బైపీసీ, సిఈసి,ఎఈసి కోర్సులలో చేరెందుకు గాను పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 25 నాటికి సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు.అర్హులైన 50 మంది విద్యార్థులకు స్థానిక వసతి (హాస్టల్ )కూడ ఉందన్నారు. గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా మెరుగైన విద్యా ప్రమణాలతో ముందుకు వెళుతున్నమన్నారు. ఇందులో విద్యార్థులు, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల కృషి ప్రోత్సాహం ఉందన్నారు.

## 3కె రన్‌ను విజయవంతం చేయండి




**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ఐపీఎస్ అధికారి శ్రీమతి సుమతి గారిని టీపీసీసీ అధికార ప్రతినిధి దరిపల్లి రాజశేఖర్ రెడ్డి కలిసి, మే 17న జరిగే సరోజినీదేవి సరస్సు వద్ద నిర్వహించనున్న 3ఖ రన్ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మేడమ్ ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అన్నారు

## “పశుగణాభివృద్ధి సంస్థ నూతన అధ్యక్షుడికి అభినందనలు

కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ అభ్యర్థి పోచబోయిన సురేష్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ సింగం చరణ్ కౌశిక్ యాదవ్ గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ అభ్యర్థి పోచబోయిన సురేష్ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ సింగం చరణ్ కౌశిక్ యాదవ్ పశుసంవర్ధక రంగ అభివృద్ధికి కృషి చేసి, యాదవ సమాజానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

# రైతుల పేరుతో చేస్తున్నది రైతు దీక్ష కాదు దొంగ దీక్ష







**యాలాల్ మే 13 ప్రజా జ్యోతి :** మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు ఎమ్మెల్యే, సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్షపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు మాట్లాడుతూ... రైతుల పేరుతో చేపట్టినది రైతు దీక్ష కాదని,అది దొంగ దీక్ష అని విమర్శించారు.ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ ఇచ్చి ఆదరించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.500 బోనస్, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వలో రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు.యాలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్,గ్యాస్ సబ్సిడీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. యాలాల సహకార సంఘం చైర్మన్ మాట్లాడుతూ... రైతు దీక్ష పేరుతో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. రైతుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే కొనుగోలు కేంద్రాల వద్ద సేవ చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బుయ్యని బ్రదర్స్‌పై చేస్తున్న ఆరోపణలు నిరాధారమని,ఎలాంటి అక్రమాలకు తావులేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో యాలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్వ మహిపాల్, యాలాల్ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి చేన్నారం బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్,సీనియర్ నాయకులు,హన్మంత్ ముదిరాజ్,మాజీ అధ్యక్షులు భీమయ్య కలల్ చంద్రశేఖర్ గౌడ్,మధుసూదన్ రెడ్డి వివిధ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతారం చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ





- అక్రమ పశువుల రవాణాపై నిరంతరం నిఘా
- చట్ట విరుద్ధమైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కటకటాలోకి వెళ్ళక తప్పదు
- అత్యవసరమైతే 100 చేయండి
- పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా

**తాండూరు మే 13 ప్రజా జ్యోతి :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర సరిహద్దులతో పాటు ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర సరిహద్దులతో పాటు ప్రధాన కూడళ్ళ వద్ద అక్రమంగ తరలించే పశువుల రవాణాను అరికట్టడానికి ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతారం,ధారూర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్టులను పరిశీలించడం జరిగిందన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఈ నెల 27న జరుగనున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాలను తనిఖీ చేయడం లో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుండి పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే ప్రజలు నేరుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిదంగా అత్యవసరం అయితే టోల్ ఫ్రీ నెంబర్ 100కు డయల్ చేసి తగు సమాచారము ఇవ్వాలన్నారు.ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, ధారూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్.ఐ రాఘవేందర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జయనగర్‌లో శ్రీ శివ సాయిరాం దేవస్థానం 21వ బ్రహ్మోత్సవాలు





- జంపన ప్రతాప్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరిస్తున్న ఆలయ అర్చకులు
- శ్రీ శివ సాయిరాం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, మే 13 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ఒకటో వార్డు జయనగర్‌లోని శ్రీ శివ సాయిరాం దేవస్థానం 21వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు బుధవారం వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై సాయిబాబా, శ్రీకృష్ణుని విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ గజిబిజి జీవితంలో మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే దైవారాధన ఎంతో అవసరమని అన్నారు. ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాంతతతో పాటు సానుకూల ఆలోచనలు కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ చైర్మన్ డాక్టర్ భాస్కర్ బాబా, శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, జయనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ చట్టలకు, నిబంధనలకు విరుద్ధంగా విక్రహిస్తున్న మద్యం షాపులు వెంటనే తొలగించాలి

- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




**కుత్బుల్లాపూర్ మే 13(ప్రజా జ్యోతి) :** గండిమైసమ్మ చౌరస్తా నుండి మియాపూర్ వరకు మెయిన్ రోడ్డు పై ఉన్న మద్యం పాలసీలకి విరుద్ధంగా ఉన్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీసు సీఐకీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం పాలసీ ప్రకారం మెయిన్ రోడ్డులు, జాతీయ రహదారులో, గుడులు, పాఠశాలలకు కనీసం వంద మీటర్ల దూరంలో మద్యం విక్రహించాలి అని గుర్తు చేశారు. కానీ రహదారులో మద్యం పాలసీకి వెతిరేకంగా మెయిన్ రోడ్డుపై ఏదేచ్ఛగా మద్యం విక్రయలు కొనసాగుతున్నాయి అని అన్నారు. ముఖ్యంగా వి- లిక్కర్, చివాస్ వైన్ షాప్, స్పిరిట్ వైన్ షాప్, ఎస్వీడీ లిక్కర్ షాప్ తదితర మద్యం షాప్లు ఎక్సైజ్ పాలసీ, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తున్నారు అని వారు అన్నారు. రీసెంట్గా వి-లిక్కర్ వైన్ షాప్ వద్ద రహదారి పై వెళ్తున్న ఒక షిఫ్ట్ కారు సడన్‌గా వి-లిక్కర్ వైన్ షాప్ వద్ద ఆగడం వల్ల వెనక నుండి వస్తున్న వాటర్ ట్యాంక్ కారును బలంగా గుద్దడం వల్ల కారు వెనక భాగం డ్యామేజ్ అయింది. అలాంటి అనేక సంఘటనలు రహదారుల పై జరగడం సర్వసధారణం అవుతున్నాయి. తద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయి అని అన్నారు. కనుక మద్యం పాలసీ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని, అలాగే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్, ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప, సాయి నగర్, ఎన్టీఆర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీ, తదితర ప్రాంతాలలోని మద్యం బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నాయకులు పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల పటిష్టతకే విద్యా వారోత్సవాలు

చైర్ పర్సన్ రజిత వెంకటేష్




**పరిగి, మే 13 (ప్రజాజ్యోతి) :** విద్యాసంస్థల అభివృద్ధి తోపాటు పటిష్టత కోసం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు పరిగి పట్టణంలోని ఓగాకాలేజీలో బుధవారం “ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక”లో భాగంగా విద్యా వారోత్సవాలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ రజిత వెంకటేష్, కౌన్సిలర్లు షాహిదా బేగం, ఆరిఫ్ పటేల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని రంగాలలో కంటే విద్యారంగానికి ఎక్కువ ప్రాధాన్య తీస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కృషితో పరిగిలో రూ200 కోట్లతో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, ఎంఈఓ అంజయ్య లతోపాటుగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం

- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- ఇంటి ఆడపడుచుకు సారే అందజేసిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్





**కొత్తూర్ మే 13 (ప్రజాజ్యోతి) :** గత పది సంవత్సరాల నుండి పేదల సొంతింటి కల సహకారం కాలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో కళా సహకారమవుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్, వార్డు సభ్యులు కమ్మరి వేదాంత చారి, ఆర్ రాములు,కే మైబుజ్జి, అర్బాస్, మాధవి, మంద కుమార్, కే శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం హాస్పిటల్ యధావిధిగా కొనసాగించాలి

- “ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను కలిసిన శాసనసభ్యులు



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను యథాతథంగా కొనసాగించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారిని బుధవారం వారి సచివాలయంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొన్ని తప్పుడు నిర్ణయాలు మానుకోవాలి అని అన్నారు.వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను మహేశ్వరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు అప్పగించే ప్రతిపాదనతో పాటు, అక్కడి రెగ్యులర్, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ఇతర ఆసుపత్రులకు బదిలీ చేసే ప్రక్రియపై ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ పరిసర కాలనీల ప్రజలకు,చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు కీలక వైద్య సేవలు అందిస్తున్న ముఖ్య కేంద్రంగా కొనసాగుతోందని, ఆసుపత్రి మార్పు లేదా సిబ్బంది బదిలీల వల్ల స్థానిక ప్రజలకు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను కొనసాగించాలని మంత్రి గారిని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ హాస్పిటల్ మరియు సిబ్బంది విషయంలో అధికారులతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారికి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్,బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవిముదిరాజ్,మధుసాగర్,ఏరియా హాస్పిటల్ సిబ్బంది శివకుమార్,గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గోపి యాదవ్



**చింతకాని మే13 ప్రజాజ్యోతి** :చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ బాధ్యతలను అప్పగింత,చేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.గోపి యాదవ్ కు ఘనంగా సన్మానం నిర్వహించిన మండల కాంగ్రెస్ కమిటీ. అంబటి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా నా ప్రయాణం సాగిందని తెలియజేస్తూ మండలంలోని అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించానని. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బస్వాపురం కోదండ రామస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించిన కన్నెబోయిన గోపి యాదవ్ చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి మరియు వారి సతీమణి మల్లు నందిని విక్రమార్క కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాధ్యతను ఒక గౌరవంగా మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల్లో మరింతగా బలపడేలా కృషి చేస్తామని, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారుచింతకాని ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రధాన లక్ష్యమని, గ్రామస్థాయి ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని అన్నారు. యువతకు ప్రోత్సాహం, పేదలకు అండ,రైతులకు తోడుగా నిలబడటం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందిస్తామని పేర్కొన్నారు అలాగే,పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిస్తూ, ఐక్యతతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమని చెప్పారు. ప్రజల ఆశలు,ఆకాంక్షలను నెరవేర్చే దిశగా తమ పూర్తి శక్తిసామర్థ్యాలను వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవింద రావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,మాజీ జెడ్పిటి సభ్యురాలు కూరపాటి తిరీష,కాంగ్రెస్ నాయకుల తిరుపతి గోవిందరావు, కన్నెబోయిన సీతారామయ్య, మరీదు రామకృష్ణ,సేవదళ్ అధ్యక్షులు పరిసగాని సతీష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్లపాటి అంజి, షాజహాన్,కుక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా బీసీ, ఓబీసీ లైజనింగ్ అధికారిగా రామకృష్ణ

– హర్షం వ్యక్తంజేసిన ఐఎన్టీయూసీ నేత క్రాంతి కుమార్



**సత్తుపల్లి మే13(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సత్తుపల్లి ఏరియా కిష్టారం ఓపెన్ కాస్ట్ మేనేజర్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మేనేజర్ బుడిగం రామకృష్ణ ను ఏరియా బీసీ, ఓబీసీ లైజన్ అధికారిగా నియమింప బడిన సందర్భంగా ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతికుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నీతి, నిజాయితీ, నిబద్ధత, కార్మికుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి క్రమశిక్షణ, పట్టుదల గల అధికారి బుడిగం రామకృష్ణ ను సత్తుపల్లి,కొత్తగూడెం ఏరియా బీసీ లైజనింగ్ అధికారిగా నియమిస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీచేయడం అభినందనీయమైన అంశం అని సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన సింగరేణి బిసి ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్ మరియు ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ నాయకులు దొంతిమళ్ల శ్రీనివాస్, రాజశేఖర్, రాంసింగ్, నజీర్, యాకూబ్,కోటి,బుక్క శ్రీనివాస్, రమేష్, షణ్ముఖ చారి ఇతర ముఖ్య నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న నిల్వకు అధిక సామర్థ్యం గల గోదాలను సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- కొనుగోలు కేంద్రాల నుంచి ముమ్మరంగా మొక్కజొన్న తరలింపు చేపట్టాలి
- తగినంత హమాలీలను ఏర్పాటు చేసి నిల్వ ప్రక్రియ వేగవంతం చేయాలి
- ఇతర జిల్లాల గోదాంలలో మొక్కజొన్న నిల్వ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు
- ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న పంట రవాణా నిల్వల ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా సామర్థ్యం గల గోదాంలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న నిల్వల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగొలు కేంద్రాల నుండి కొనుగొలు చేసిన మొక్కజొన్న గోదాములకు తరలింపు రవాణా ను అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. మిర్చి, పత్తి మార్కెట్ లలో మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి గోదాంకు ముమ్మరంగా తరలింపు చేపట్టాలని తెలిపారు.నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.హమాలీల సంఖ్యను పెంచి లారీల అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లారీలు వచ్చిన వెంటనే మొక్కజొన్న దించుకునేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ స్టోరేజ్ గోదాములను గుర్తించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.నిల్వ సామర్థ్యాన్ని పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,మొక్కజొన్న నిల్వ, రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలు లోడైయున్న లారీలకు

# ట్రక్ షీట్ కొట్టి గోడౌన్ లోకి తరలించాలి

– లారీల కొరత లేకుండా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

– తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా

– ధర్నాలో పాల్గొన్న సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు





**చింతకాని మే13 ప్రజాజ్యోతి**: మొక్కజొన్న రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రైతులు చింతకాని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులు నెల రోజుల నుంచి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కాటాలు వేయక గన్ని సంచులు లేక కాటాలు వేసిన బస్తాలు లారీ లేక గోడౌన్లు మొక్కజొన్నలు తరలించక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ ఇబ్బందులు చాలా ప్రభుత్వం కొత్తగా రోజురోజుకు నిబంధనలు మారుస్తూ రైతులను ఇంకా ఇబ్బందులు గురి చేస్తున్నారని కొనుగోలు కేంద్రానికి రోజుకి కేవలం 200 టన్నుల మాత్రమే ఆన్లైన్ చేయాలని కొత్త నిబంధనతో రైతులు స్వతగా డబ్బులు ఇచ్చి ఒక్కొక్క లారీకి 30 నుంచి 40 వేల రూపాయల కిరాయి భరించి తెచ్చుకొని లోడ్ చేస్తే ప్రభుత్వం అధికారులు ట్రక్ షీట్ కొట్టకుండా ఆన్లైన్ పరిమితి లేదని చెప్పడం వల్ల లారీలకు ఎత్తిన తర్వాత కూడా వారం రోజులు పది రోజులు అలానే ఉండాల్సి వస్తుంది లారీలకు అదనంగా వెయిటింగ్ చార్జి ఇవ్వాల్సి వస్తుందని రైతుల ఆందోళన చెందుతున్నారని మరోపక్క వర్షాలు వస్తున్నాయి అని ఆందోళన చెందుతున్నారని లోడ్ అయిన ప్రతి లారీకి ట్రక్ సీట్లు కొట్టి వెంటనే గోడౌన్లకు తరలించి అన్లోడ్ చేయాలని అధికారులు డిమాండ్ చేశారు వెంటనే స్పందించిన అధికారులు ఎమ్మార్వో ఎస్సై మాట్లాడి రోజుకు 2000 టన్నుల పర్మిషన్ ఇచ్చే విధంగా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతుల డిమాండ్ మేరకు ఆన్లైన్ నిబంధన లేకుండా రైతులు పండించిన మొత్తం బస్తాలను కొనుగోలు చేసి గోడౌన్లు తరలించాలని విజ్ఞప్తి చేశారు ఈ ధర్నాలో దొబ్బల బాబు నన్నక గోవిందరావు తదిత రైతులు పాల్గొన్నారు

# మనబడి మన బాధ్యత: విద్యా వారోత్సవాల అవగాహన





**సత్తుపల్లి మే13(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలు సందర్భంగా,సర్పంచ్ మున్సిపల్ కౌన్సిలర్స్ ల అవగాహన కార్యక్రమం ఘనంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, డిజిటల్ విద్యా విధానాల అమలు, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుతం ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్స్,ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం, ఎల్ ఈ పి డిజిటల్ క్లాస్‌రూమ్స్, పి ఎం శ్రీ పాఠశాలలు వంటి పలు వినూత్న విద్యా కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని, మండల విద్యాశాఖ అధికారి యన్. రాజేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సి ఆర్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల పఠన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం ఎల్ జి పి కార్యక్రమం ద్వారా ప్రత్యేక బోధన అందిస్తున్నట్లు తెలిపారు.పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగుదల సాధించేందుకు నిరంతర కృషి కొనసాగుతోందని తెలియజేశారు.ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్‌ను ప్రోత్సహిస్తూ ఇంటర్నెట్ సదుపాయం, సందేహాలు పరిశీలన,స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ఖాన్ అకాడమీ మరియు ఇతర డిజిటల్ రిసోర్స్‌లను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, త్వరలో ప్రారంభమయ్యే బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, 21 వస్తువులతో కూడిన ఎడ్యుకేషనల్ కిట్, ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, షూస్, బెల్టులు, టైలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు కౌన్సిలర్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత సహకరించాలని, విద్యార్థుల నమోదును పెంచేందుకు గ్రామ స్థాయిలో చైతన్యం కల్పించాలని కోరారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.మన బడి -- మన బాధ్యత అనే నినాదంతో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహా,ఎంపీడీఓ నాగేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్, జేవియర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గోపి, కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి, ఎంపీ ఓ జ్యోత్స్నాదేవి,కౌన్సిలర్లు సర్పంచులు పాల్గొన్నారు.

# అక్రమ పశు రవాణాపై సమాచారం అందించాలి

– బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న

– సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేసిన పోలీసులు



**బోనకల్, మే 13(ప్రజా జ్యోతి):** అక్రమ పశు రవాణా చేస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బుధవారం సరిహద్దుల్లో పాలడుగు క్రాస్ రోడ్డు చెక్ పోస్టులో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప, ఏ పరిస్థితుల్లోనూ నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని ఎస్సై పోదిలి వెంకన్న స్పష్టం చేశారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన

# తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు



**చింతకాని మే13ప్రజాజ్యోతి** :మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని గరికపాటి ప్రసాద్–సుజాత దంపతులు కుమార్తె శ్రావణి కళ్యాణి–వీరబాబు వివాహం అంగరంవైభవంగా పాతర్లపాడు పాతూరు ఆర్ సి యం చర్చి లోని నాగులవంచ విచారణ రాఫెల్ ఫాదర్ గారు పరిశుద్ధ వివాహం ఘనంగా జరిపించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సకల శుభాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను ఘన సన్మానం

– ఇల్లందు పట్టణ అధ్యక్షుడు, శ్రీహరి వాసం రియల్ ఎస్టేట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు హాజరు

– శుభాకాంక్షలు తెలిపిన నాయకులు





**ఇల్లందు, మే 13, ప్రజాజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన వెన్నం శ్రీకాంత్ రెడ్డిని బుధవారం మహబూబాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, శ్రీహరి వాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండేల హరికృష్ణ లు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడంతో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించినట్లు తెలిపారు. వెన్నం శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయ నాయకుడిగా, ప్రజలకు అందుబాటులో ఉండే సేవాభావి నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మానుకోట జిల్లాలో కొత్త దిశలో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్రె శ్రీనివాస్, బెల్లంకొండ శ్రీనివాస్, మేకల శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సిఏ టుడే లీగ్‌కు ఎంపికైన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ యువ క్రికెటర్లు



**భద్రాచలం, మే 13 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన యువ క్రికెటర్లు హెచ్‌సిఏ టుడే లీగ్ క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం జిల్లా క్రీడా రంగానికి గర్వకారణంగా నిలిచింది. అకాడమీకి చెందిన రత్న ఆర్యన్, ప్రసన్న కుమార్, హర్షవర్ధన్ నాయుడు, సుహాస్ తమ ప్రతిభతో ఖమ్మం జిల్లా టీమ్‌లో చోటు దక్కించుకుని ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా అకాడమీ కోచులు చరణ్ తేజ, రవితేజ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించడం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అంతేకాకుండా, క్రీడాకారులకు ఆధునిక శిక్షణా విధానాలు, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. చిన్న వయస్సులోనే క్రీడాకారులు ప్రతిభ కనబరచడం అకాడమీకి మరింత గుర్తింపు తీసుకొస్తోందన్నారు. వాచ్‌సిఏ టుడే లీగ్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు ఎంపిక కావడం ద్వారా ఈ యువ క్రీడాకారుల భవిష్యత్తుకు మంచి అవకాశాలు ఏర్పడనున్నాయని క్రీడా నిపుణులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోచ్‌లు ఆకాంక్షించారు.క్రీడాకారుల ఎంపికపై ఖమ్మం జిల్లా క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అకాడమీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

– కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్



**భద్రాచలం, మే 13 (ప్రజాజ్యోతి):** నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. భద్రాచలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే నీట్ పరీక్షల నిర్వహణపై దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని పరీక్షలకు హాజరవుతుండగా, వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీ ఘటనలు వారి భవిష్యత్తును ఆందోళనలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణను రాష్ట్రాల పరిధి నుంచి తీసుకుని జాతీయ పరీక్షల సంస్థ ఆధీనంలో పెట్టడంతో పారదర్శకత లోపించిందని విమర్శించారు. గతంలో జరిగిన నీట్, నెట్ పరీక్షల పేపర్ లీకేజీ ఘటనల కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యపై ఆశలు పెట్టుకుని ఎంతో కష్టపడి సిద్ధమవుతున్న సమయంలో పేపర్ లీకేజీ పేరుతో పరీక్షలపై అనిశ్చితి నెలకొనడం దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించాలని డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థను కేంద్రీకరించడం వల్ల రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయని, విద్యను వికేంద్రీకరించాలని కొప్పుల రవీందర్ అభిప్రాయపడ్డారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగేష్, బన్నీ సాయి, తరుణ్, విఘ్నేష్, రవి, వెంకటేశ్వర్లు, సతీష్, రమేష్, కుమార్, వేణు, నందు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక నిఘా

– కలెక్టర్ ఆదేశాలు

వికారాబాద్ ప్రతినిధి, మే13(ప్రజా జ్యోతి): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారులు ప్రతిరోజు సందర్శించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశించారు.




బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా వరి సేకరణ వేగవంతం చేయాలని, మిల్లుల వద్ద సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని రవాణా, కూలీల సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మే 31 నాటికి పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, 2 బిహెచ్‌కే ఇళ్ల కోసం స్థలాల గుర్తింపుపై మే 28లోపు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను మండల, డివిజన్ స్థాయిలోనే పరిష్కరించి, 30 రోజుల్లో చర్యలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో దరఖాస్తుదారులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్, మేనేజర్ మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, సహకార అధికారి నాగార్జున, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

మొదటిపేజీ తరువాయి..

విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## ఎయిర్ ఇండియా సర్వీసులు నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ–చికాగో, ముంబై–న్యూయార్క్, ఢిల్లీ–షాంఘై, చెన్నై–సింగపూర్, ముంబై–ఢాకా, ఢిల్లీ–మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది.

నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది. ఆ నిర్ణయాన్ని మరికొన్ని రూట్లకు విస్తరిస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది. దీని ప్రకారం ఎయిర్ ఇండియా సంస్థ ప్రతి నెలా 1,200కు పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపనుంది. వీటిలో ఉత్తర అమెరికాకు వారానికి 33, ఐరోపాకు 47, యూకేకు 57, ఆస్ట్రేలియాకు 8, ఫార్ ఈస్ట్, ఆగ్నేయాసియా, సార్క్ ప్రాంతాలకు 158 విమానాల చొప్పున నడవనున్నాయి. అలాగే మారిషస్‌కు వారానికి ఏడు విమాన సర్వీసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా, నష్టాల దృష్ట్యానే ఎయిర్ ఇండియా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




# హైదరాబాద్‌లో ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.



## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

### ఆస్పత్రికి తీసుకెళ్లేలోగానే మరణించినట్లు వెల్లడి

### ప్రతీక్ మృతికి అఖిలేశ్, సిఎం యోగి సంతాపం

లక్నో,మే13(ప్రజాజ్యోతి): సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెందారు. బుధవారం ఉదయం 6:15 గంటల సమయంలో ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి



తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రతీక్ యాదవ్ మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాథమిక పరిశీలనలో ఆయన శరీరంపై ఎటువంటి గాయాల గుర్తులు కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించడానికి కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైద్యుల బృందం మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించనుంది. ప్రతీక్ యాదవ్.. మూలాయం సింగ్ యాదవ్ రెండో భార్య కుమారుడు, బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ భర్త. రాజకీయ కుటుంబంలో జన్మించినప్పటికీ, ప్రతీక్ యాదవ్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్, ఫిట్‌నెస్ రంగాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అకాల మరణం ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రతీక్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. దీనికి చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో యాదవ్ కుటుంబం కీలకంగా ఉన్నప్పటికీ.. ఆయన మాత్రం దూరంగా ఉండేవారు. 2011లో ప్రతీక్–అపర్ణ వివాహం జరిగింది. అయితే ఇటీవల వీరిమధ్య విభేదాలు తలెత్తాయి. అపర్ణ వల్ల తమ కుటుంబసభ్యుల మధ్య అనుబంధాలు దెబ్బతిన్నాయంటూ భార్యపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యక్తిగత స్వార్థంతో తమ కుటుంబాన్ని ఆమె ధ్వంసం చేశారంటూ జనవరిలో ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశమైంది. ఈ బంధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అనుకుంటున్నట్లు, విడాకులు తీసుకుంటానని పేర్కొన్నారు. 2017లో లఖ్‌నవూ కంటోన్మెంట్ స్థానం నుంచి సమాజ్‌వాదీ తరఫున ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అపర్ణ ఓడిపోయారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున ప్రచారం చేసిన ఆమె.. ప్రస్తుతం ఆ రాష్ట్ర మహిళా కమిషన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. తాజాగా ప్రతీక్‌ను చేర్పించిన ఆసుపత్రి వద్ద అపర్ణ కనిపించలేదు. ప్రతీక్ యాదవ్ ఈ రోజు మన మధ్య లేరు. చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ వహించేవాడు. స్వయంకృషితోనే జీవితంలో ఎదగాలని కోరుకునేవాడు. రెండు నెలల క్రితం కలిసినప్పుడు ఆరోగ్యం, వ్యాపార విస్తరణ గురించి మాట్లాడుకున్నాం అంటూ అఖిలేశ్ యాదవ్ విచారం వ్యక్తంచేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భాజపా, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ప్రతీక్ మృతికి సంతాపం తెలియజేశారు.

## రైతుల ఖాతాల్లోకి రూ. 4,520 కోట్లు

హైదరాబాద్,మే13 (ప్రజాజ్యోతి): 2025–26 రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా మరియు సమర్ధవంతంగా నిర్వహించేందుకు పౌరసరఫరాల శాఖ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోంది. ఇప్పటి వరకు విజయవంతంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధర కింద రూ. 4,520 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది.

ల్గ÷తులు సన్న మరియు దొడ్డు రకాల ధాన్యాన్ని భారీగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా, మిగిలిన 21 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ÷-రస్తుతం ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, భారీగా వస్తున్న ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఈ విస్తృతమైన క్షేత్రస్థాయి వ్యవస్థలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4,350 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 3,563 కేంద్రాలు, మరియు ఇతర అనుబంధ సంస్థల ద్వారా 662 కేంద్రాలు నడుపబడుతున్నాయి. కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగడానికి మరియు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పూర్తిగా సంరక్షించడానికి, పౌరసరఫరాల శాఖ ముందస్తుగానే ఈ కేంద్రాల వద్ద 18.6 కోట్ల గన్నీ బ్యాగ్‌లను మరియు తగిన సంఖ్యలో టార్పాలిన్లను సిద్ధంగా ఉంచింది. క్షేత్రస్థాయిలో నిల్వల సమస్య తలెత్తకుండా మరియు కొనుగోలు కేంద్రాలు ప్రతిరోజూ కొత్త ధాన్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండేలా, పౌరసరఫరాల శాఖ వేగవంతమైన రవాణా కార్యకలాపాలను అమలు చేస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా నేరుగా కేంద్రాల నుండి మిల్లులకు తరలించడానికి లారీలు, ట్రాక్టర్లు, డీసీఎంలతో కూడిన సుమారు 11,500 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచింది. అంతేకాకుండా, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలను దగ్గరుండి పర్యవేక్షించడానికి, పారదర్శకతను నిర్ధారించడానికి కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద కూడా ప్రత్యేక అధికారులను వ్యూహాత్మకంగా నియమించింది. హమాలీల కొరతను అధిగమించడానికి, భారీగా వస్తున్న ధాన్యాన్ని సజావుగా నిర్వహించడానికి మరియు రైతుల ప్రయోజనాలను కాపాడుతూ కొనుగోళ్లను వేగవంతం చేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములలో ధాన్యం నిర్వహణ ఛార్జీలను అధికారికంగా క్వింటాల్‌కు రూ. 17/– కి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధానాలతో రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తోంది. ల్గ÷తులు తమకు ఏవైనా సందేహాలు, సమస్యలు ఉన్నా లేదా సహాయం కావాలన్నా పౌరసరఫరాల శాఖకు చెందిన టోల్–ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1967 ను సంప్రదించాలని తెలిపింది.

## భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయ్ వాహనాలు

### ఇంధన పొదుపుకోసం రెండు కార్లతో మోడీ పయనం

### ఢిల్లీ వీధుల్లో కనిపించిన దృశ్యాలు

న్యూఢిల్లీ,మే13 (ప్రజాజ్యోతి): ప్రధాని మోదీ చెప్పినట్లుగానే తన భద్రతా కాన్వాయ్ కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన భద్రతా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ఇంధనం పొదుపుకోసం తన కాన్వాయ్ లో 50 శాతం వాహనాలను తగ్గించాలని ఆదేశించిన కొద్దిగంటల్లో అమలు చేసారు. కేవలం రెండు కార్ల కాన్వాయ్ తో ప్రయాణం చేస్తున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్‌లో కేవలం రెండు వాహనాలు మాత్రమే కనిపించడం చర్చనీయాంశమైంది.ఢిల్లీ వీధుల్లో ప్రధాని మోదీ కాన్వాయ్ దృశ్యాలు కనిపించాయి. వీటికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ఏడాది పాటు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా.. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ప్రధాని మోదీ ఆదేశించారు. ప్రధానికి భద్రతగా ఉండే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ లోని కాన్వాయ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యను పెంచాలని ప్రధాన మంత్రి సూచించారు. ఇందు కోసం కొత్త వాహనాలను కొనొద్దని



ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, ఎంపీ సీఎం మోహన్ యాదవ్‌లతో సహా ఇతర మంత్రులు కూడా తమ అధికారిక కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించాలని, జాతీయ వనరులను పరిరక్షించాలని ప్రధాని ఇటీవల పిలుపునిచ్చిన క్రమంలో బాధ్యతాయుతమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, పరిపాలనాపరమైన పొదుపు చర్యలు చేపట్టడం వంటి విస్తృత ప్రయత్నాలలో భాగంగా ఈ చర్యను పరిగణిస్తున్నారు.

## బండి భగీరథ్ అప్‌స్కాండింగ్

మొదటిపేజీ తరువాయి..

ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని.. అతడు పరారీలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తనపై లైంగిక దాడి చేశాడంటూ భగీరథ్‌పై బాలిక ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. దీంతో ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ భగీరథ్.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి,



ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (తి)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. గురువారం ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది. ఎట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాలతో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మే 15వ తేదీన జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే భగీరథ బెయిల్ కేసులో గురువారం 14న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

## బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

మొదటిపేజీ తరువాయి..

లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ ఎూఎఖీతో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967